ప్రజాశక్తి

శనివారం 23 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రబీ పంటనష్ట పరిహారమేదీ?

- ప్రభుత్వం విడుదల చేసినా రైతులకు అందని పరిహారం
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులు
- ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్న మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖాధికార్లు

దెబ్బతిన్న జొన్నను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ బృందం (ఫైల్)

వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ ఏడాది రబీలో పంట చేతికొచ్చే సమయంలో కురిసిన భారీ వర్షాలు రైతుల వెన్ను విరిచాయి. జొన్న, మొక్కజొన్న రైతులు భారీగా నష్టపోయారు. పంటనష్టం అంచనాలు వేసిన అధికారులు ఇప్పటికీ పరిహారం చెల్లించలేదు.

ప్రజాశక్తి-తెనాలి

రైతులు, కౌలు రైతులు పంట పెట్టుబడులకు పోగా మిగులు ఆశించేది రబీ సీజన్‌లోనే. రబీలో దాదాపుగా తెనాలి ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. పంట చేతికొస్తుందన్న తరుణంలో మే మొదటి వారంలో వర్షాలకు జొన్న, మొక్కజొన్న కళ్లాల మీద తడిసిపోయింది. కొంత పంట నిలువునా కూడా తడిసింది. దీంతో రైతులకు రూపాయి కూడా దక్కలేదు. ఖరీఫ్ పెట్టుబడుల అప్పులు పోగా, రబీలో ఇంటి ఖర్చులకు మిగులుతాయని ఆశించిన రైతులకు కంట కన్నీరే మిగిలింది.

దెబ్బతిన్న పంటలను గుంటూరు జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు సారధ్యంలో మే 12న పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 33 శాతానికి పైగా దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపుతామని ప్రకటించారు. అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపినా పరిహారం మాత్రం ఇప్పటికీ దక్కలేదు. ఇదిలా ఉండగా పంటలను ఏపి రైతు సంఘం నాయకులు పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. ఎకరాకు కనీసం రూ.20 వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కూడా దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులను ఆదుకోవాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించాలి

- ఆ పార్టీకి భయపడుతున్న వైసిపి, టిడిపి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- అక్టోబర్ 3 నుండి మంగళగిరి నియోజకవర్గంలో పాదయాత్ర

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రానికి బిజెపి తీవ్రమైన నష్టం చేసిందని, ఆ పార్టీని దేశవ్యాప్తంగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అనానరు. స్థానిక రత్నాల చెరువులోని సింహాద్రి శివారెడ్డి భవనంలో సిపిఎం మంగళగిరి నియోజకవర్గం విస్తృత సమావేశం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అధ్యక్షతన జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపికి రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అంటకాగుతున్నాయని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏ విధానాలను తెచ్చినా వైసిపి, టిడిపి మద్దతిస్తున్నాయని విమర్శించారు. ఈ రెండు పార్టీలూ బిజెపికి భయపడుతున్నాయని, ఆ పార్టీని ఎదిరించడానికి ముందుకే రావడం లేదని ఎద్దేవ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసమే జమిలి ఎన్నికలన్నారు. ప్రజాస్వామ్యం ఉండదని, నియంతృత్వం పెరుగుతుందని ఆందోళన వెలిబుచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని అవకాశాలను మతంతో ముడిపెడుతోందని, చంద్రయాన్-3కి కూడా మతం రంగు పులిమారని విమర్శించారు. బిజెపి విధానాలకు దేశవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత పెరగడంతో తొమ్మిదేళ్ల తర్వాత ఎన్‌డిఎ సమావేశం నిర్వహిం చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ▶ 2లో

తాత్కాలిక కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్

పల్నాడులో తాత్కాలిక కళాక్షేత్రం

- ప్రారంభించిన కలెక్టర్ - వ్యక్తిగతంగా రూ.లక్షా వెయ్యి116 వితరణ
- ఐదెకరాల్లో కళాక్షేత్ర ఏర్పాటుకు కృషి
- ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కళల వల్ల సున్నితత్వం అలవడుతుందని, తద్వారా వ్యతిరేఖ భావాలు పోయి ఆశావహ దృక్పథం అలవడుతుందని పల్నాడు జిల్లా కలెక్టర్ ▶ 2లో

27న జాషువా జయంతి సభ

జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 128వ జయంతి సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు కోరారు. ఈ మేరకు బ్రాడీపే టలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహి ంచిన ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశానికి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ అధ్యక్షత వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ నెల 27న సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేట 2/7లోని జాషువా విజ్ఞాన కేంద్రంలో జయంతి సభ ఉంటుందని, జాషువా సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ అభ్యుదయ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖరరెడ్డికి ప్రదానం చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 'జాషువా సాహిత్యం-సామాజిక న్యాయం' అంశంపై ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, అభ్యుదయ కవి, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీ ప్రియులు, ప్రముఖులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ▶ 2లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

పరిశ్రమల ఏర్పాటు క్లెయిమ్స్‌ను పరిష్కరించండి

- డిమాండ్ ఉన్న వస్తువుల తయారీని ప్రోత్సహించేందుకు సదస్సులు
- అధికారులతో సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు

పరిశ్రమల ప్రోత్సాహక రాయితీ క్లెయిమ్‌లను మొదటి వచ్చినవి మొదట పరిష్కరించాలని పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. కలక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ ▶ 2లో

పరిశ్రమల ఏర్పాటు క్లెయిమ్స్‌ను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

మందిరంలో జిల్లా ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సింగల్ డెస్క్ ద్వారా అందించిన దరఖాస్తులను నిర్దేశిత సమయానికి పరిష్కరించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించటానికి ప్రభుత్వం అందించే రాయితీ కోసం అందిన దరఖాస్తులను డీఐఈపీసీ కమిటీలో సభ్యులందరూ పూర్తి స్థాయిలో పరిశీలించాలని చెప్పారు. రాయితీ క్లైయిమ్‌లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హతున్న పారిశ్రామిక వేత్తలకు లబ్ధి అందించేలా చూడాలన్నారు. యువత, మహిళలు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించేందుకు జిల్లాలో డిమాండ్ ఉన్న వస్తువుల తయారీపై, ప్రభుత్వం అందించే రాయితీపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటానికి ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 23 క్లైయిమ్స్‌కు రూ.1,92,66.039 మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆమోదించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దీవెన్, అగ్నిమాపక శాఖాధికారి సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ కమర్షియల్ ట్యాక్స్ ఎ.రఘునాథ బాబు, ఏ.పి.ఎస్.ఎఫ్.టీ బ్రాంచ్ మేనేజర్ కె.అజిత, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ ఎం.నారాయణ, భూగర్భ జల డీడీ వందనం, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రీజనల్ హెడ్ పరిమళ, దళిత్ ఇండస్ట్రి అసోసియేషన్ ప్రతినిధి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పల్నాడులో తాత్కాలిక కళాక్షేత్రం

(మొదటి పేజీ తరువాయి)

ఎల్.శివశంకర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టర్ బంగ్లా రోడ్డులో తాత్కాలిక కళాక్షేత్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించి కళాక్షేత్రం ఏర్పాటుకు కృషి చేసిన పొన్నపాటి ఈశ్వరరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మేడలు, మిద్దెలు అభివృద్ధి కాదని, ఎక్కడైతే నైతిక అభివృద్ధి జరుగుతుందో అదే నిజమైన అభివృద్ధి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు గుర్తు చేశారు. తానూ గతంలో పనిచేసిన ప్రాంతంలో రూ.5 కోట్లతో డ్యాన్స్ వెల్ఫేర్ హాస్టల్ ఏర్పాటు చేశామని తెలిపారు. పల్నాడు జిల్లాలోనూ ఐదెకరాల్లో కళా క్షేత్రం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కళాక్షేత్రంలో డ్యాన్స్, మైమ్, చిత్రలేఖనం, ఇతర అనేక కళలకు అవసరమైన స్టేజ్, రూములు అందుబాటులో ఉంచుతామని, ఏడాది పొడవునా ప్రతిరోజూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహించేలా కృషి చేస్తామని ప్రకటించారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో కళాక్షేత్రం నుండి కళాకారులకు అవకాశం కల్పించేలా అనవాయితీని తెస్తామన్నారు. కళాక్షేత్రం నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశామని, అందులో ప్రభుత్వ పాత్ర ఉండేలా తాను గౌరవ అధ్యక్షులుగా , అధ్యక్షులుగా పొన్నపాటి ఈశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.వి.ఎ.ఆర్.హెచ్.చంద్రకళ, కార్యదర్శిగా ఎస్.ఎం.బాషా, సంయుక్త కార్యదర్శిగా కపలవాయి విజయ్ కుమార్, కోశాధికారిగా షేక్ అష్రాఫ్ ఆలి, సభ్యులుగా బాజీమస్తాన్, కృష్ణ వాసు శ్రీకాంత్, మోడుగల శ్రీనివాసరావు, చిలుకూరు కోటేశ్వరరావు తదితరులు ఉంటారన్నారు. కార్యక్రమములో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, తహశీల్దార్ ఆర్.వి రమణ నాయక్, లింగంగుంట్ల మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు పొన్నపాటి విజయ్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇదిలా ఉండగా కళాక్షేత్రానికి కలెక్టర్ తన వ్యక్తిగత విరాళంగా రూ.లక్ష నూట పదహారును అందించారు.

దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాల్సిన రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం కమ్యూనిస్టుల కోటని, గతంలో ఇక్కడ నుండి నాలుగుసార్లు కమ్యూనిస్టులు విజయం సాధించారని గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ సిపిఎం కేంద్రీకరించి పనిచేస్తుందన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బిజెపి ఓడిపోతుందనే భయం ప్రధాని మోడీకి పట్టుకుందని, ప్రతిపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' వేదికను చూసి మోడీ భయపడుతున్నారని విమర్శించారు. మణిపూర్‌లో మహిళలను నానా హింసలు పెట్టిన బిజెపి ఇప్పుడు మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చిందని, పైగా ఇది 2029లో అమలవుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పాకిస్తాన్‌తో యుద్ధం అనో, మతాల పేరుతో చిచ్చుపెట్టో ఎన్నికల్లో లబ్ధిపొందడానికి బిజెపి యత్నిస్తోందని, దానికి రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు వంత పాడుతున్నాయని మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గంలో మొట్టమొదటి నుండీ కమ్యూనిస్టులు ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను ఉధతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ, ఇ.అప్పారావు, ఎం.రవి, ఎస్-ఎస్.చెంగయ్య, సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు పాల్గొన్నారు.

3వ తేదీ నుండి నియోజకవర్గంలో పాదయాత్ర

ఇదిలా ఉండగా మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్ర అక్టోబర్ 3వ తేదీ నుండి ప్రారంభించాలని సమావేశంలో నిర్ణయించారు. యాత్ర తొలిరోజు ఉండవల్లి సెంటర్లో ప్రారంభమవుతుంది. అక్కడనుండి పెనుమాక, ఎర్రబాలెం, కృష్ణ నగర్, 4న ముగ్గురోడ్డు, కృష్ణుడి గుడి రోడ్డు, బోసు బొమ్మ సెంటర్, కెఎల్ రావు కాలనీ, సీతానగరం, మహానాడు, సుందరయ్య నగర్, 5న క్రిస్టియన్ పేట, అమరా రెడ్డి కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ, కుంచనపల్లి, ప్రాతూరు, గుండె మెడ గ్రామాల్లో పర్యటిస్తుంది. 6న చిర్రావూరు, నూతక్కి, మెల్లెంపూడి, వడ్డేశ్వరం, కొలనుకొండ, 7న ఇప్పటం, ఆత్మకూరు, పెదవడ్లపూడి, రేవేంద్రపాడు, శృంగారపురం, పెదపాలెం, చిన్నపాలెం, 8న పేరకలపూడి, ఈమని, దుగ్గిరాల, మంచికలపూడి, 9వ తేదీన తుమ్మపూడి, చిలువూరు, కాజా, చిన్న కాకాని, రత్నాల చెరువు ప్రాంతాల్లో పర్యటిస్తుంది. 10న పాత మంగళగిరి, మెయిన్ రోడ్, పార్టీ ఆఫీసు, 11వ తేదీన కొండ ప్రాంతం, మూడో వార్డు, నవులూరు, 12వ తేదీన బేతపూడి, కురగల్లు, నిడమర్రులో ముగింపు సభ జరుగుతుంది. అక్టోబర్ 16వ తేదీన మంగళగిరి కార్పొరేషన్ ఆలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తారు.పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బృందం దృష్టికి తీసుకురావాలని సమావేశం పేర్కొంది.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు

రబీ పంటనష్ట పరిహారమేదీ?

(మొదటి పేజీ తరువాయి)

పరిహారం చెల్లింపులో వ్యవసాయశాఖ, మార్క్‌ఫెడ్ ఒకరిమీద ఒకరు చెప్పుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.

వ్యవసాయ కమిషనర్ కార్యాలయం చుట్టూ రైతులు ప్రదక్షిణలు

పంట నష్ట పరిహారం ఇప్పటికీ దక్కలేదంటూ రైతులు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జొన్న, మొక్కజొన్న కళ్లాల మీద తడిసిన దానికి పంటనష్టం అంచనా వేశారని, వారి లెక్కల ప్రకారం ఎకరా జొన్న, మొక్కజొన్నకు రూ.12,500 వరకూ పరిహారం వస్తుందని అధికారులు వెల్లడించినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం నిధులను విడుదల చేసినా రైతుల ఖాతాలకు జమ కాలేదనే వాదనలూ కొందరు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

పంటనష్టంపై ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు (ఫైల్)

ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు.

మేకల చిట్టిబాబు, కౌలురైతు, తెనాలి

అకాల వర్షాలకు రబీలో తీవ్రంగా నష్టపోయాం. అధికారులు పంట నష్టం అంచనా వేసినా పరిహారం మాత్రం ఇప్పటికీ చెల్లించలేదు. వ్యవసాయ శాఖ అధికారులు మార్క్‌ఫెడ్‌పై చెబుతున్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు వ్యవసాయ శాఖపై చెబుతున్నారు. ఇటీవలే వ్యవసాయ కమిషనర్‌ను కూడా కలిశాం. క్యాబినెట్ సమావేశం అనంతరం స్పష్టత వస్తుందని అక్కడి అధికారులు చెప్పారు. వాస్తవానికి కళ్లంలో ఆరబోసిన పంట తడిసన దానికి మాత్రమే లెక్కగట్టారు. అదేమంటే 33 శాతం పైగా దెబ్బతిన్న పంటనే పరిహారానికి అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అధికారులు వెల్లడించిన లెక్కల ప్రకారం ఎకరానికి రూ.12500 చెల్లిస్తారని చెప్పారు. అదికూడా ఇప్పటికీ రైతులకు చేరలేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేశామని చెపుతున్నా పరిహారం రైతులకు చేరకపోవటంపై ఆంతర్యమేమిటో అధికారులకే తెలియాలి.

మార్క్‌ఫెడ్ చెల్లిస్తామంది... ఇప్పుడు మాపై పెట్టింది

జి.విద్యాసాగర్, వ్యవసాయాధికారి, తెనాలి

పంట నష్టాన్ని అంచనా వేశాం. పరిహారం హెక్టారుకు జొన్నకు రూ.7500, మొక్కజొన్నకు రూ.12000 ప్రతిపాదించి, ప్రభుత్వానికి ప్రతిపాదించాం. అయితే పరిహారం అంచనాలు రెండు రకాలుగా జరిగింది. మొదటిది పరిహారం, రెండవది పోస్ట్ హార్వెస్టింగ్ లాస్‌గా పరిగణించారు. పరిహారం ఇప్పటికే కొంతమంది రైతులకు చెల్లింపులు జరిగాయి, మిగిలిన వారికి కూడా చెల్లింపులు జరుగుతున్నాయి. ఇక పోస్ట్ హార్వెస్టింగ్ లాస్‌ను మొదట మార్క్‌ఫెడ్ అధికారులు చెల్లిస్తామన్నారు. ఇప్పుడు వ్యవసాయ శాఖే చెల్లించాలని చెబుతున్నారు. ఇది ఎక్కువ మొత్తంలో ఉంది. అది కూడా త్వరలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం.

తీరని అన్యాయం చేస్తున్నారు

ఎం.శివసాంబిరెడ్డి, రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు.

రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తోంది. రబీలో పంట నష్టపోతే ఇప్పటికీ పరిహారం ఇవ్వకపోవడం దారుణం. పంట చేతికి రాక, వచ్చిన పంటకు మద్దతు ధర లేక రైతులు అన్ని విధాలా నష్టపోతున్నారు. అప్పులపాలైన వారికి పరిహారం అందక విలవిల్లాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రబీలో జొన్న, మొక్కజొన్న నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలి.

లక్ష్యాల సాధనకు పట్టుదలతో కృషి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి-మాచర్ల : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఫ్రెషర్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాలేజి ప్రిన్సిపాల్ జి.బుల్లయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి కమిషనర్ ఇవి రమణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల విద్యా విధానం ప్రత్యేకంగా ఉం టుందని, నిపుణులైన అధ్యాపకుల సంరక్షణలో విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయడం జరుగుతుందని, విలువలతో కూడిన విద్యా విధానం ఇక్కడ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మెరిట్ విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పోయిన సెల్‌ఫోన్ రికవరీ

ప్రజాశక్తి-అమరావతి : మండల పరిధిలోని మునగోడుకు చెందిన ఇస్సాకు ట్రాక్టర్‌పై వెళ్తూ ఇటీవల తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. అమరావతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి సిసి కెమెరాలను పరిశీలించారు. వాటి ద్వారా ఇస్సాకు ఫోన్‌ను తీసుకొని వెళ్లిన వ్యక్తిని గుర్తించారు. అతని వద్ద నుంచి ఫోన్‌ను తీసుకుని బాధితుడికి అప్పగించారు. సిఐ మాట్లాడుతూ వ్యాపారస్తులు వారి దుకాణాలు ఎదుట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

27న జాషువా జయంతి సభ

(మొదటి పేజీ తరువాయి)

మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతులకు వ్యతిరేకంగా జాషువా తన సాహిత్యాన్ని అందించా రన్నారు. కుల, మత, ప్రాంతీయ తత్వాలకు, మహిళలపై అత్యాచారాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉందన్నారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు వై.నేతాజి, కె.నళినీకాంత్, ఎన్.భావన్నారాయణ, వివికె సురేష్, ఆదిలక్ష్మి, సమీర్, వెంకట్రావు, ఎం.ఎ.చిస్టీ, షకీల, సాంబశివరావు, బి.లక్ష్మణరావు, అక్బర్ పాల్గొన్నారు.

కెఎల్‌యులో.. మెదడుపై పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు కృషి: చైర్మన్ కోనేరు సత్యనారాయణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ యు చైర్మన్ కోనేరు సత్యనారాయణ

న్యూరాలజిస్టులు 2050 నాటికి మెదడు రుగ్మతలను తగ్గించడంపై మార్గదర్శకాలను అందిస్తారని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ అన్నారు. రానున్న కాలంలో మెదడుకు సంబంధించిన వ్యాధులపైన మరింత లోతుగా అధ్యయనం చేయడం కోసం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీని వలన జర్నల్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్ సప్లి మెంట్ న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల చికిత్స, నిర్వహణలో నూతన ఆవిష్కరణలు తీసుకు రావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరిశోధనలను కెఎల్ డీమ్డ్ యూని వర్శిటీతో కలిసి పనామా శాస్త్ర సాంకేతిక శాఖా వారు అల్జీమర్స్ (మతిమరుపు) వ్యాది ప్రస్తుతం ఏ దశలో ఉంది అది భవిష్యత్తులో ఏ స్థాయిలో ప్రజలపైన ప్రభావం చూప నుంది అనే అంశంపైన పలు రకాల పరిశోధనలు జరప నున్నట్లు పేర్కొన్నారు.

ఇప్పటికే ఈ పరిశోధనలపైన మతిమరుపు వ్యాధిపైన ప్రపంచంలోని 30మంది వైద్యులు, శాస్త్రవేత్తలు కలిసి జర్నల్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్ అనే అంతర్జాతీయ పత్రికలో పలు రకాల పరిశోధనా పత్రాలను ప్రచురించారు. దీనికి జార్జి ఫెర్రి ముఖ్య సంపాదకులుగా వ్యవహరిస్తుండగా ఈయనతో పాటు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు ముఖ్య అతిథి సంపాదకులు గాను, అమెరికా, ఆస్ట్రేలియా, చైనా, హాంకాంగ్, దుబాయ్, పిన్ ల్యాండ్, సింగపూర్ , అర్జెంటీనా, జపాన్ వంటి దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఉప సంపాదకులుగా ఉన్నారని తెలిపారు. మతిమరుపు, మానసిక వైకల్యం, నరముల ఉద్రిక్తత వంటి వ్యాధులు మెదడుకు చెందిన వ్యాధులుగా పేర్కొన్నారు. కెఎల్ యు, అమెరికా, జపాన్, యూరప్, ఎయిమ్స్, బెంగళూరులోని నిమ్ హాన్స్, విజయవాడలోని విమ్ హాన్స్, గుంటూరులోని బంద హాస్పటల్, మణిపాల్ వంటి పలురకాల ఆసుపత్రులలోని వైద్య నిపుణుల సహకారం తీసుకుని కెఎల్ యులో పరిశోధనా కేంద్రంలో మెదడుపైన వినూత్న పరిశోధనలకు శ్రీకారం చుడతామని ధీమా వ్యక్తం చేశారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 19,782
మిర్చి ఎగుమతి	: 21,725
మిర్చి నిల్వ	: 8,852

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,500
నెం.5	14,500 - 18,500
273	19,000 - 19,000
341	12,500 - 21,500
సూపర్ 10	15,000 - 18,300
నాన్ ఎసి	
తేజ	10,000 - 24,500
బడిగి	14,500 - 25,500
దేవనూరు డీలక్స్	17,000 - 18,000
తాలుకాయలు	5,000 -14,000
ఎసి	
334	15,000 - 24,000
నెం.5	9,500 - 21,000
341	14,000 - 22,000
273	17,500 - 19,500
4884	19,000 - 19,000
తేజ	14,200 - 23,800
బడిగి	15,500 - 26,000
తాలుకాయలు	5,500 -13,000

చవితి ఉత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి - గుంటూరు సిటి

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలోని సంపత్ నగర్, నల్లచెరువు, ఆర్ అగ్రహారం, అమరావతి రోడ్డులో వినాయక చవితి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంల మేయర్ కావటి మనోహర నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయా ఉత్సవాల్లో యువకులు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా

పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అందుగుల సంతోష్, సాదు ఉమా మహేశ్వరీ రాజేష్, వైసిపి 20వ డివిజన్ పార్టీ అధ్యక్షులు కంతేటి శ్యాం శేఖర్ గుప్తా పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్ లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నూతన విద్యాభ్యాసానికి అను గుణంగా బాలబాలికల్లో సృజ నాత్మకతను వెలికి తీసేందుకు స్థానిక బాలాజీ రావుపేట నెహ్రునికేతన్ పాఠశాలలో శుక్రవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన చేశారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి వి. మురళీకాంత్ పర్యవేక్షణలో యుకేజీ నుండి ఐదవ తరగతి విద్యార్థులు లెడ్ కాన్ఫరెన్స్ లో పాల్గొని గణితం, ఆంగ్లం, సైన్స్, సాంఘికశాస్త్రంలోని అంశాలను తమ తల్లితండ్రులకు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ తెలుసుకోవడంతో పాటు బట్టీ విధానానికి స్వస్తి పలుకుతారని అన్నారు. వివిధ కృత్యాలు, నమూనాలు, ప్రదర్శనలు దశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా విద్యాబోధన, ప్రయోగాత్మక విద్యా బోధన తదితర అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

రూ.22 లక్షల వ్యయంతో
సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు సిటి

స్థానిక తూర్పు నియోజకవర్గంలోని 4వ వార్డుతో పాటు జాకీర్ హుస్సేన్ నగర్ 2, 3,4 లైన్ల లో రూ. 22 లక్షల వ్యాయంతో నూతన సిసి రోడ్ల కు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధికి ప్రతిపక్షాలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో 4వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్, కానూరి నాగేశ్వరి, సుబ్బులు అమాన్ బాష్, ఇబ్రహీం, సైదా పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ హెల్త్ మేళా

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక గణపనగర్‌లోని ఇందిరా నగర్ డాక్టర్ వైఎస్‌ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ మేళాను ముఖ్యఅతిథి ఎన్యూహెచ్‌ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి హాజరై ప్రారంభించారు. హెల్త్ మేళాలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టెలి కన్సల్టేషన్ ద్వారా ఆరోగ్య చికిత్స అందించడంతోపాటు అవగాహన కల్పించారు. రోగులకు ఆభా ఐడీలు చేయించి, ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. రోగులకు యోగ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా బిపిఎల్ పేషెంట్స్ ఐదు లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యుపిహెచ్‌సిలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ అని అన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
ఓ.యస్.నెం. 313/2021

బ్యాంక్ ఆఫ్ బరోడా
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్ వినుకొండ బ్రాంచి ...వాది
ఎదరి
కంచర్ల పాటెయ్య మరియు ఇద్దరు ఇతరులు
.... ప్రతివాదులు

టు : 3వ ప్రతివాది :
కంచర్ల ఆంజనేయులు తండ్రి చంద్రయ్య, డోర్ నెం. 3-7, ములకలూరు గ్రామం, నూజెండ్ల మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో మీపై బ్యాంక్ ఆఫ్ బరోడా వినుకొండ బ్రాంచి వారు దావా దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు దావా సమను జారీ అగుటకు బత్తాలు కట్టినను. మీరు దావా సమను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 25-9-2023న ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ లాయర్ గారి ద్వారా గాని పై కోర్టునందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. అట్లు మీరు రానిచో మీ పరోక్షంగా పై కోర్టువారు ఉత్తర్వులు జారీ చేయగలరు. కావున తెలియజేడమైనది.

వాయిదా : 25-9-2023
వినుకొండ
21-9-2023

ఇట్లు
చాగంటి వీరాంజనేయచౌదరి,
వాది తరఫు న్యాయవాది, వినుకొండ.
సెల్ : 9480 21892

ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, కొత్త రెడ్డి పాలెం గ్రామ వాస్తవ్యులు నా క్లైయింట్లు అయిన వణుకూరి రామలింగారెడ్డి, వణుకూరి వెంకటరామిరెడ్డి గార్ల తండ్రి (లేటు) వణుకూరి అంజిరెడ్డి ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లైయింట్లకు చెందిన పాత రెడ్డిపాలెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబరు 246/3 యం.1-58 సెంట్లు మెట్ట భూమి , మరియు సర్వే నెంబరు 247/1 యం.1-47 సెంట్లు మెట్ట భూమి కలదు. పై సర్వే నంబర్లలోని మెట్ట భూమికి సంబంధించి పొలం డాక్యుమెంట్లు నా క్లైయింట్లు తండ్రి గారైన వణుకూరి అంజి రెడ్డి గారి పేరున ఉన్నవి. సదరు డాక్యుమెంట్లు ది.10- 8 - 2023 వ తేదీన ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకుని చేబ్రోలు నుండి గుంటూరుకు ఆర్టీసీ బస్సులో వెళ్లుచుండగా మార్గమధ్యంలో డాక్యుమెంట్లు జారీ పోయినవి. చేబ్రోలు నుండి గుంటూరు వరకు వెతికినప్పటికీ కనిపించిన వారిని అడిగినప్పటికీ డాక్యుమెంట్లు దొరకలేదు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరు. అట్లు తెలియపరచనియెడల డాక్యుమెంట్లు ఎవ్వరైనను ఏ విధముగా నైనను అన్యాక్రాంతములు చేసినచో అవి చల్ల నేరవు.అట్లు కాక సదరు డాక్యుమెంట్లను అన్యాక్రాంతములు చేసిన వారిపై నా క్లైంట్లు అయినా వణుకురి అంజిరెడ్డి గారి కుమారులు వణుకూరి రామలింగారెడ్డి, వణుకూరి వెంకటరామిరెడ్డి తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు,
అడ్వకేట్, నోటరీ, చేబ్రోలు.
సెల్ : 9985037928,
9704436632.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 201/2022 in
IA 474/2016 in
OS 38/1985

Between:-
వలేటి మాణిక్యమ్మ (died) వగైరాలు .....పిటీషనర్లు
మరియు
వలేటి శివప్రసాద్ వగైరాలు .... రెస్పాండెంట్స్

To
R12) బిక్క జయమ్మ W/o లక్ష్మయ్య ఇర్లపాడు, నర్సరావుపేట మండలం, పల్నాడు జిల్లా (Old) గుంటూరు జిల్లా.

పై నంబరు గల పిటీషనును మీ పై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు IA నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 29-09-2023 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు ఫిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 29-09-2023 ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు,పర్చూరు

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇపి నెం.57/2021 ఇన్ ఓయస్ నెం.70/2015

మధ్య:-
పల్లపు సత్యం ...డి.హెచ్.ఆర్
ఎదిరి
1.కుంచాల రాఘువులు,
2.అనుమంచి సీతామహాలక్ష్మి ...జె.డి.ఆర్స్

జె.డి.ఆర్-2:-
అనుమంచి సీతా మహాలక్ష్మి,
భర్త బికారిరావు ఆలియాస్ బిందుమాధవరావు,
హిందు,వయస్సు 68 సం.లు, 17వ లైను,
ఎ.టి.అగ్రహారం, గుంటూరు టౌన్.

పై నంబర్ గల అమలుదరఖాస్తునందు జెడిఆర్2 అనుమంచి సీతా మహాలక్ష్మి భర్త బికారి రావు గారు అయిన మీరు కోర్టు సమన్ల అమలు నిమిత్తము ఈ పేపరు ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారు తెలియజేయులాగు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు పై తెలిపిన ఇపి నెం.57/2021 నందు ది. 05-10-2023న వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఉదయం 10-30ని.లకు మీరు శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినదిగా, లేనియెడల మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానము చేయబడును. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

స్థలం:చిలకలూరిపేట,
తేది:22-09-2023

ఇట్లు
యం.రత్నరాజు,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
చిలకలూరిపేట,
సెల్ నెం.9849369450.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA 567/2016
IA: 568/2016. ఇన్
OS No:103/2013

Between
కోటాబాలకృష్ణారావు .....పిటిషనర్ /వాది
మరియు
మద్దుల వెంకటరెడ్డి .....రెస్పాండెంట్ /ప్రతివాది

To
మద్దుల వెంకటరెడ్డి తండ్రి నాగిరెడ్డి, కేరాఫ్ మద్దుల ఈశ్వర రెడ్డి టీచర్,సుబ్బారెడ్డి కాలనీ, నారాయణ కాలేజీ క్యాంపస్ ప్రధాన గేటు పక్క ఇల్లు, పలకలూరు జంక్షన్, గుంటూరు.

పై నెంబరు దావా లో పిటిషనరు IA 567/2016 ను దావా డిస్మిస్ ఫర్ డిఫాల్ట్ ఆర్డర్ ను సెట్ సైడ్ కొరకు IA 568/2016 ను సెట్ సైడ్ పిటిషన్ వెయుటు లో ఆలస్యమునకు పిటిషన్లు దాఖలు చేసి ఉన్నాడు పైకోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కానందున గౌరవ శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసినారు కావున మీరు వాయిదా తేదీ 09.10.2023 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వద్దినేని రామమూర్తి
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్: 9701281549

EA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 9/ 2022 in
EP 21/2020 in
OS 82 /2017

Between:-
లంకా వెంకటసుబ్బారెడ్డి ..... పిటీషనరు
మరియు
లంకా శ్రీనివాసరెడ్డి (died) వగైరాలు
.... రెస్పాండెంట్సు

To
R3) లంకా సంజన
D/o లేటు లంకా శ్రీనివాసరెడ్డి
R4) లంకా అనిరుధ్, S/o లేటు లంకాశ్రీనివాసరెడ్డి
Both are residing పట్టాభిపురం, 3/1 లైన్,
Near old RTO ఆఫీస్ సత్యదేవ అపార్ట్మెంట్,
ప్లాట్ నెం.501, గుంటూరు

పై నంబరు గల పిటీషనును మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు EA నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 26-09-2023న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొన వలసినది. లేనిఎడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 26-09-2023 ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు,
పర్చూరు.


వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

సిడిపిఒకు అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడిల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25వ తేదీన విజయవాడలో మహాధర్నా చేపట్టినట్లు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు తెలిపారు. ఈ మేరకు పిడుగురాళ్ల ప్రాజెక్టు సిడిపిఒకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడిలు తమ సమస్యలపై పలు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, గ్రాడ్యుటీ అమలు చేయాలని, నాణ్యమైన సరుకులను ప్రతినెలా ఐదో తేదీలోపు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న టిఎ బిల్లులను, సెంటర్ అద్దెలను చెల్లించాలన్నారు. రిటైర్ అయిన ఆయాలు, టీచర్లకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై 25న విజయవాడలోని అలంకార్ సెంటర్లోని ధర్నాచౌక్లో జరిగే మహాధర్నాకు అంగన్వాడీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీలు జయశ్రీ, శివకుమారి, శాంతకుమారి పాల్గొన్నారు.

పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - దాచేపల్లి

యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దాచేపల్లిలోని యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం స్వర్ణోత్సవాల వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగానే ఇప్పుడు ఉపాధ్యాయులు అనేక ఫలితాలు అనుభవిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీ లేకుండా నిరంతరం పోరాడే సంఘం యుటిఎఫ్ అని చెప్పారు. కార్యక్రమంలో మండల కోశాధికారి వెంకట్రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ మస్తాన్వలి, యేసయ్య, జివి శ్రీనివాసరావు, పి.రాజారావు, ఎన్వి.రాంబాబు, ప్రసాదు, ఎం.సుధాకర్రెడ్డి, వాసుదేవరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి - నకరికల్లు

ఎరువులు, పురుగు మందులను ఎంఆర్పికి మించి అమ్మితే దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాస్ అన్నారు. మండల కేంద్రమైన నకరికల్లులోని మహిత ట్రేడర్స్ ఎరువుల షాపును శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, స్టాకు నిల్వలు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. అనంతరం నాణ్యత పరీక్షల నిమిత్తం రెండు ఎరువుల నమూనాలను సేకరించి ల్యాబ్కు పంపించారు.

బీడు పెట్టలేక.. తిండి గింజల కోసం..

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వరి సాగుకు సాగర్ జలాలు ఇవ్వబోమని మంత్రి ప్రకటించారు. నరసరావుపేట నియోజకవర్గంలోని మొత్తం సాగు భూమిలో 60 శాతం విస్తీర్ణంలో వరి మినహా ఇతర పంటలు సాగు చేయలేరు. ఒకవేళ సాగు చేసినా దిగుబడులు సరిగా రావు. దీంతో ఓగేరు వాగు, బావులు, బోర్లు ఆధారంగా వరిసాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఇందుకుగాను అదనంగానూ పెట్టుబడులు అవుతున్నాయి. అయినా భూములను బీడుగా వదిలేయలేక, తిండి గింజలకైనా పంట పండించుకుందామని సన్న, చిన్నకారు రైతులు వరి సాగు చేపట్టారు.

రొంపిచర్ల మండలం కొత్తపల్లిలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

వరి సాగుకు దుక్కులు దమ్ము రూ.6 వేలు, వరినారుకు రూ.3 వేలు, నాటు వేయడానికి రూ.4 వేలు, ఎరువులు, పురుగు మందులు రూ.10 వేలు, కలుపు, కోతలు, నూర్పిడి తరదితర ఖర్చులన్నీ కలిపి ఒక ఎకరా వరి సాగుకు రూ.30-35 వేల వరకూ ఖర్చవుతోంది. అయితే పంటలకు సరైన ధరలు దక్కక రైతులు నష్టాలనే చవి చూస్తున్నారు. దీనికితోడు ఎరువులపై రాయితీలు ఎత్తేయడం, నీటి కోసం నానా తంటాలు పడాల్సి రావడంతో రైతులపై అధికంగా భారాలు పడుతున్నాయి. అయినా పొలాలను బీడు చేయడం ఇష్టం లేక ఎలాగోలా సాగుకు సమాయత్తమయ్యారు.

జిపిఎస్తో మరింత నష్టం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

జిపిఎస్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒపిఎస్ విధానం తప్ప మరే ఇతర విధానమూ ఆమోదయోగ్యం కాదన్నారు. సిపిఎస్ కంటే జిపిఎస్ మరింత నష్టమని, దాన్ని వెంటనే రద్దు చేసి ఒపిఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీస్ మొత్తం మీద ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల నుంచి మినహాయించిన మొత్తాల నుండి కనీసం ఒక్క రూపాయి కూడా జిపిఎస్ విధానంలో వారికి దక్కే అవకాశం లేకుండా పోయిందని వివరించారు. నిరసనలో డి.కిషోర్, పి.రమేష్ బాబు, విజయభాస్కరరావు, జి.వెంకట్రావు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ల్యాబ్ను పరిశీలిస్తున్న డాక్టర్ జి.శోభారాణి

నీటి పరీక్షలు చేయించుకోండి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సురక్షితమైన జలంపై ప్రజల అవగాహన పెంచుకోవాలని, తాగునీరు ఉపయోగించుకునే విధానంలో జాగ్రత్తలు పాటించాలని గుంటూరు రీజనల్ లేబొరేటరీ సివిల్ సర్జన్, బ్యాక్టీరియాలజిస్ట్ డాక్టర్ జి.శోభారాణి అన్నారు. శుక్రవారం నరసరావుపేట రూరల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. హానికరమైన సూక్ష్మజీవులు, రసాయన పదార్థాలు, అధికంగా లవణాలు, సేంద్రియ పదార్థాలు లేకుండా తగినంత ఆక్సిజన్ కలిగిన నీరే సురక్షితమైన నీరు అని వివరించారు. నీటి పరీక్షల కోసం అందుబాటులో ఉన్న లేబొరేటరీ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. సెంటర్ నిర్వహణ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సెంటర్ నిర్వహణాధికారి, గుంటూరు సీనియర్ వాటర్ అనలిస్ట్ వి.రాజారావు, సిబ్బంది జె.శ్యాంబాబు, ఎన్.భాస్కరరావు, వి.శివకుమార్, ఆహార భద్రతాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లింగంగుంట్ల సచివాలయంలో నేటి వరకు ఆధార్ సేవలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మండలంలోని లింగంగుంట్ల సచివాలయం-2లో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపు కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి కెవిఎస్ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 ముందు ఆధార్ కార్డు తీసుకున్నవారు తప్పనిసరిగా ఆధార్ను సంబంధిత పత్రాలు చూపి అప్డేట్ చేయించుకోవాలని చెప్పారు. ఫోన్ నంబర్ అనుసంధానం, వేలి ముద్రలు కూడా అప్డేట్ చేస్తారని చెప్పారు. ఇప్పటివరకు ఆధార్ కార్డు తీసుకోని వారు ఈ క్యాంపులో ఆధార్ కార్డు కొత్తది పొందొచ్చన్నారు. శనివారం వరకూ క్యాంపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఎఎన్ఎం విజయలక్ష్మి, మహిళా పోలీస్ శ్రీలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ గోవర్ధన్రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్యదర్శి

పంటలను ధ్వంసం చేస్తున్నారు...

కలెక్టర్ ఎదుట మాచాయపాలెం ఎస్సీల ఆవేదన - జగనన్నకు చెబుదాంకు వెల్లువలా ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జెడ్పి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'కు దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్కు వినతులిచ్చి తమ సమస్యలను వెళ్లబోసుకున్నారు. బెల్లంకొండ మండలంలోని మాచాయపాలేనికి చెందిన మూడవత్ చిన్న జగూర్ నాయక్ తదితరులు భూ సమస్యను వివరించారు. 30 ఏళ్లుగా 25 ఎకరాల అటవీ భూమిని 30 కుటుంబాల వారం సాగు చేసుకుంటున్నామని, అయితే పంటలను కందిపాడు, చంద్రాజుపాలెం గ్రామాలకు చెందిన కొందరు ధ్వంసం చేస్తున్నారని, భూమి వారిదంటూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. దీనిపై తహశీల్దార్, ఇతర అధికారులకు గతంలోనూ ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, తమకు పట్టాలిచ్చి రక్షణ కల్పించాలని కోరారు. వాసిరెడ్డి భానుమతి నుండి తాను ఎడెకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేయగా ఆ భూమి తమదంటూ భానమతి బంధువులు వివాదం పెట్టుకున్నారని, పొలంలోని ఏపుగా పెరిగిన పైరును ధ్వంసం చేశారని పెదకూరపాడు మండలం లగడపాడులోని కౌలురైతు షేక్ హుస్సేన్ బుడ వివరించారు. తమకు నెలకు రూ.10 వేలు జీతం ఇవ్వాలని పెదకూరపాడు పంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు విన్నవించారు. సాగర్ నుండి అమరావతి మేజర్కు సాగునీరివ్వాలని పెదకూరపాడు రైతులు, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. నరసరావుపేట నుంచి అమరావతి బస్సును, నరసరావుపేట నుండి మాదిపాడు బస్సును పునరుద్ధరించాలన్నారు. వీటితోపాటు పెన్షన్, ఇళ్ల, స్థలం, ఓటరు, ఇతర వ్యక్తిగత అంశాలపై పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయి. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మాచాయపాలెం ఎస్సీలు

పరిధి దాటితే విచారణ చేయండి

ఎన్నికలకు బిఎల్ఒ, ఇతర సిబ్బంది ఎవరు భయపడవద్దని కలెక్టర్ చెప్పారు. బిఎల్వోలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ మరణించిన వారిని తొలగించటం, డబల్ ఎంట్రీలు గుర్తించడం, వలస వెళ్లిన వారిని గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. సామాన్యులు అయిదు దరఖాస్తు వరకు అప్లై చేసుకోవచ్చని, బిఎల్ఒలు ఒక్కొక్కరు 10 దరఖాస్తుల వరకు ఒకేసారి ఇవ్వొచ్చని చెప్పారు. పరిధి దాటి ఇచ్చిన వారిని విచారించి తప్పుడు సమాచారమైతే కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిదీ చట్టబద్ధంగా మాత్రమే చేయాలన్నారు.

29న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 29వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాలో వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను శుక్రవారం మంగళగిరి సింహాద్రి శివారెడ్డి భవనం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతు 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. దళితుల పట్ల వివక్ష రోజురోజుకు పెరిగిపోతుందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకుందని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల దళితులపై రాష్ట్రంలో దాడులు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలగా దళితులకు స్మశాన స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అనేక పర్యాయములు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు జె బాలరాజు, బర్నబాస్, బి కోటేశ్వరి, మేరీ, పి కృష్ణ, నాగమల్లేశ్వరరావు, కె ప్రకాష్‌రావు, వై బ్రహ్మేశ్వరరావు, ఎ సామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో వారంలో రెండు రోజులు జగనన్నకు చెబుదాం

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్రవారాలలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దుగ్గిరాల యంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతు దుగ్గిరాల మండల ప్రజలు 72 దరఖాస్తులను అందించారు. ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్ మరియు మండల కేంద్రాలలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మే 5న ప్రజలకు మరింత మెరుగైన సత్వర సేవలు అందించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకు గాను జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలు తమ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 1902 కు కాల్ చేసిన పిదప సదరు ఫిర్యాదు జేకేసీ పోర్టల్ లో నమోదు అవుతుందని ఆ మేరకు సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిశీలించి సహేతుకంగా పరిష్కరిస్తా రన్నారు. ఇదే కాకుండా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే ఉద్దేశంతో మండల కేంద్రాలలో ప్రతి బుధ, శుక్రవారాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఫిర్యాదులు స్వీకరింస్తున్నామన్నారు. జిల్లాలో మొదటిగా కాకుమాను మండలంలో అనంతవరం, కొల్లిపర మండలంలో జేకేసీ నిర్వహించడం జరిగిందన్నారు. ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వాటికి రశీదులు అందిస్తామని, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్ పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన ఫిర్యాదులను ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించడం జరుగుతుంద న్నారు. అలాగే జెకెసి కార్యక్రమం సంధంర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కూడా కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఎ డ్వామా హరిహర నాథ్, యుగంధర్ కుమార్, డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, డిఇఓ శైలజ, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రావణ బాబు, డిపిఓ కేశవ రెడ్డి, పంచాయతీ రాజ ఎస్.ఇ సురేష్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఇ బ్రహ్మయ్య, తహశీల్దార్ మల్లేశ్వరి, యంపీడీఓ కుసుమ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరీ మణికంఠ, దుగ్గిరాల సర్పంచ్ బాణవత్ ఖుషి, జెడ్పీటీసీ యం.అరుణ, యంపీపీ డి. సంతోష్ రూపవాణి, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ బాజీ సాబ్ పాల్గొన్నారు.

దుగ్గిరాల ఎంపిడిఒ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ,జెసి ఇతర అధికారులు

30న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

ఈ నెల 30 వ తేదీన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అనారోగ్యానికి గురైన వారి వివరాలతో కేస్‌షీట్ తయారు చేస్తారని తెలిపారు. ఆ మేరకు నవంబర్ 6 వ తేది వరకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వారికి చికిత్సలు అందించడంతో పాటు మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్లు కూడా పాల్గొని మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.

34 మంది పంచాయతీ కార్మికులకు సన్మానం

స్వచ్ఛాతాహి సేవ కార్యక్రమంలో భాగంగా దుగ్గిరాల గ్రామ పంచాయితీలోని 34 మంది పారిశుధ్య కార్మికులు, మరియు క్లాప్ మిత్రాల సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి దుస్సాలువాతో సన్మానించి వారి ఆరోగ్య సంరక్షణ కొరకు సబ్బులు, కొబ్బరి నూనె , గ్లౌజులు, హాట్ బాక్సులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛాతాహి సేవా కార్యక్రమంను ఈ నెల 15 వ తేది నుండి అక్టోబర్ 2 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

సన్మానించిన పంచాయతీ కార్మికులతో కలెక్టర్, జెసి తదితరులు

అథ్లెటిక్స్‌లో మధుబాబుకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎంటిఎంసి పరిధిలో గల నవులూరుకు చెందిన మెడకాయల మధుబాబు జిల్లా, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలలో కొన్నాళ్లుగా వరుస విజ యాలు సాధిస్తు న్నాడు. ఈ నేపథ్యంలో ఆచార్య నాగార్జున యూని వర్సిటీలో జరుగుతున్న 36వ ఇంటర్ డిస్టిక్ స్టేట్ లెవెల్ ఆథ్లెటిక్ మీట్ హార్డీల్స్ లో మధుబాబు పాల్గొన్నారు. వర్సిటీ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అండర్ 18 పురుషుల విభాగంలో 400మీహార్డిల్స్‌లో ఎం.మధుబాబు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా, కొంతకాలంగా ఆథ్లెటిక్ క్రీడలలో రాణిస్తూ వరుస విజయాలు సాధిస్తున్న మధుబాబుకి విజేత స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, పి వి ఎస్ బి సత్యనారాయణ, ఐ వెంకట్రావులు అభినందనలు తెలిపారు. తన విజయానికి కారణమైన కోచ్ కృష్ణ మోహన్ కు ఈ సందర్భంగా మధుబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళగిరి కి చెందిన పలువురు మాజీ క్రీడాకారులు, సీనియర్ జర్నలిస్టులు, మధుబాబు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

కార్మిక నేత పర్సా శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సిఐటియు వ్యవస్థాపకులు, కార్మిక ఉద్యమ నేత, మాజీ శాసన సభ్యులు పర్సా సత్యన్నారాయణ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు పిలుపిచ్చారు. శుక్రవారం మండల కే ంద్రంలో పి రజిని అధ్యక్షతన సిఐటియు మండల కమిటీసమావేశం నిర్వహించారు. సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతు కార్మిక రంగంలో వేగవంతమైన మార్పులు వస్తున్నాయని, ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు, కార్మికులపై భారాలను మోపుతున్నారని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగేందుకు కనీసవకాశం లేకుండా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులను నిర్బంధాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్.యం.వలి మాట్లాడుతూ పర్సా సత్యనారాయణ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని కార్మికోద్యమ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరస సత్యనారాయణ జయంతి సందర్భంగా కార్మికులకు ఆటలు పోటీలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో సిలార్‌బి, లక్ష్మీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యార్థిని

బాలికలకు నోట్ పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-దుగ్గిరాల :'మీరు బాగా చదవండి..ఉన్నత స్థానాలకు ఎదగండి. మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది' అని గ్రామానికి చెందిన దాత పసుపులేటి గణేష్ బాలికలకు సలహానిచ్చారు. దుగ్గిరాలకు చెందిన గణేష్ శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో చదువుతున్న 450 మందికి బిస్కెట్ ప్యాకెట్లు, పదో తరగతి చదువుతున్న 100 మంది బాలికలకు నోటు పుస్తకాలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా గణేష్‌ను ప్రధానోపాధ్యాయి రాలు సనంపాటి శోభా దేవి శాలువతో సత్కరించారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పై స్కిల్ డెవలప్మెంట్ కేసులో విధించిన రిమాండ్ వెంటనే ఎత్తివేయాలని తెనాలి నియోజకవర్గ కాపు నేతలు శుక్రవారం డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో తెనాలిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు పదో రోజుకు చేరుకున్నాయి. బాబుతో నేను అంటూ దీక్షలో పాల్గొన్న కాపు నేతలకు టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. టిడిపి నేతలు వారికి నిమ్మ రసం అందజేసి దీక్ష విరమింపజేశారు. **ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :** పొన్నూరు దీక్షా శిబిరంలో మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మంగళగిరి :** చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టిడిపి ఆధ్వర్యంలో మంగళగిరిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం నాటికి తొమ్మిదో రోజు చేరాయి. దీక్షలో టిడిపి ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - క్రోసూరు:** అక్రమ కేసు పెట్టి చంద్రబాబును అరెస్టు చేశామని జగన్ రెడ్డి చెప్పుకోవడం తప్ప సాధించేది ఏమీ లేదని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తనయుడు సాయి సుధాకర్ స్పష్టం చేశారు. క్రోసూరులో రిలే నిరాహార దీక్ష చేస్తున్న తెలుగు యువత తెలుగు విద్యార్థికి సంఘీభావంగా పాల్గొని మాట్లాడారు.

పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలోని రత్నాల చెరువులో గల 12వ సచివాలయ పరిధిలో శానిటేషన్ మెరుగుపరచాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మున్సిపల్ కుళాయిల ద్వారా వచ్చే నీటిని తాగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు అని విమర్శించారు. కొంతమంది వాంతులు విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దామర్ల రాజు, పి మహేష్, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించండి

- రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి
- వినియోగించే విద్యుత్ చార్జీల కంటే సర్దుబాటు ఛార్జీలే అధికం
- మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలి
- 27న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ఛార్జిలను తక్షణమే ఉప సంహరించుకోపోతే 2000 సంవత్సరం తరహాలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి.శివకుమారి హెచ్చరించారు. స్థానిక కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాకు సంబంధించి వామపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివ కుమారి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని మాట తప్పను మడమ తిప్పను అంటూ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చాక పలు మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై వందల కోట్ల భారాలు వేశాడని విమర్శించారు.బిల్లును చూస్తే అసలు కంటే కొసరే ఎక్కువగా ఉందని ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో 2014 -15 , 2018 - 19 సంవత్సరాలకు సంబంధించి యూనిట్ కి ఏడు పైసలు 18 నెలలపాటు వసూలు చేశారని మండిపడ్డారు. 2020 - 21 ఏడాదిలో వాడిన కరెంటు సర్దుబాటు చార్జీల పేరుతో యూనిట్ కు 23 పైసలు చొప్పున పెంచారని ఈ ఏడాది ఏప్రిల్ మే జూన్ నెలలో వాడిన కరెంటుకు సర్దుబాటు చార్జీల పేరిట యూనిట్ 40 పైసలు చొప్పున చార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వినియోగదారుడు వినియోగించుకున్న విద్యుత్తు యూనిట్ ఛార్జీలు రూ 250 అయితే కస్టమర్ చార్జీలు 3 సర్దుబాటు చార్జీలు కలిపి రూ 800 వందలు అవుతుందన్నారు. వినియోగించుకున్న విద్యుత్ ఛార్జీల కంటే ప్రభుత్వం అదనంగా వేసిన సర్దుబాటు చార్జీలు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. గతంలో ఉన్న రెండు సర్దుబాటు చార్జీలకు అదనంగా మరో సర్దుబాటు చార్జీలు కలిపి జూన్ నెలలో బిల్లు వేశారని బిల్లును చూసిన వినియోగదారులు ఆవేదన చెందుతున్నారని, అదనపు భారాలు సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పిలుపు నిచ్చారు.

అంతేకాకుండా, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, పట్టణాల్లో చెత్త పన్ను, ఇంటి పన్ను, కుళాయి పన్నులు పెంచి ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్ల ప్రక్రియను దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడం జరిగిందని కేసుల భయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీల జోలికి వస్తే గతంలో చంద్రబాబు నాయుడుకు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.

అనంతరం ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా, పిడిఎం నాయకులు రామకష్ణ, సిపిఐ ఏరియా నాయకులు ఉప్పలపాటి రంగయ్య లు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రభుత్వ నిరంకుశ విధానాలను వీడకపోతే రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తన విధానాన్ని మార్చుకొని విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై వేస్తున్న అదనపు భారాన్ని తక్షణమే ఉప సంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ఆంజనేయరాజు, సుభాని పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న డి.శివకుమారి,చిత్రంలో షేక్ సిలార్ మసూద్ తదితరులు

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి గాంధీ బాబు శుక్రవారం తెలిపారు. వినుకొండలోని 133 కెవి సబ్ స్టేషన్ విస్తరణ పనులలో భాగంగా ఎ ముప్పాళ్ళ,ఈపూరు, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ సబ్ స్టేషన్ లలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని విఠంరాజుపల్లి,బ్రాహ్మణపల్లిలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా ఈవో పి ఆర్ డి సుందర రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగు దొడ్డి ఉపయోగించుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పొడి, తడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే క్లాప్ మిత్ర మిత్ర ఎలకు అందించాలని సూచించారు. గ్రామాల్లో రోడ్డు పక్కన గానీ, ఖాళీ ప్రదేశాల్లో గాని, నీటి గుంతల్లో గాని తడి, పొడి, చెత్తను, వాడేసిన కొబ్బరిబోండాలను కానీ వెయ్యొద్దని, మంచినీటి తొట్లలో నీటిని రెండు రోజులకు మించి నిల్వ చేయవద్దని చెప్పారు. ఆ విధంగా నీటిని నిల్వ చేయడం వల్ల మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులు రావడానికి కారణం అవుతాయని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు మాట్లాడారు. అనంతరం గ్రామప్రజలు, విద్యారినీ విద్యార్థులు , ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దీవెనమ్మ మృతికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

జిల్లా కెవిపిఎస్ మాజీ నాయకుడు గుడివాడ దేవ సహాయం భార్య దీవెనమ్మ (70) శుక్రవారం మృతి చెందారు. కుల వివక్ష పోరాట సంఘం, సిపిఎంలో దీర్ఘ కాలంగా దేవ సహాయం పనిచేశారు. అయన సతీమణి దీవెనమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. నూజెండ్లలో దీవెనమ్మ పార్థివ దేహాన్ని సిపిఎం వినుకొండ నియోజకవర్గ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ దేవ సహాయం కుటుంబం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో బి.వెంకటేశ్వర్లు, కె. హనుమంతరెడ్డి, దేవసహాయం, నవీన్, గోపాల్, రాధాకృష్ణ, లక్షీమేశ్వంరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజారోగ్యం

ప్రజాశక్తి-మాచర్ల

పరిసరాల పరిశుభ్రత ద్వారానే ప్రజారోగ్యం మెరుగ్గా ఉంటుందని మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు అన్నారు. స్థానిక జడ్పి బాలికల హైస్కూల్ ఆవరణలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ ఇవి రమణబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత ద్వారా దోమల నివారణ, మొక్కల పెంపకం, ఫ్రైడేని డ్రైడేగా పాటించటం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర పాటించటం ద్వారా మాచర్ల టౌన్‌ని క్లీన్ మాచర్ల-గ్రీన్ మాచర్లగా చేయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం షేక్ సకినా, టీచర్లు క్రిష్ణారెడ్డి, ఉషారాణి, ఆయేషా సుల్తానా, రమిజూన్, పల్చూరి నరసింహరావు, బాలనాగమ్మ, మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ పవన్‌కుమార్, జాఫర్ ఆలీ, శ్రీకాంత్, తులసినాయక్, వెంకటేశ్వర్లు నాయక్,బడావలి, సుమనా, కరుణ, సరోజ, నగీనా, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిట్‌లో 'సెయింట్ ఆన్స్' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గస్థాయిలో జరిగిన టెన్నికాయిట్ ఆటటో క్రోసూరు సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం ఈ పోటీలు జరిగాయి. అండర్-17 బాలికల విభాగంలో విద్యార్థినులు కె.పూజిత, కె.తిరుమల, ఎం.చైతన్య లక్ష్మి, అండర్-14 బాలికల విభాగంలో కె .రీనా సిగ్మా ఫ్లొరెన్స్, బి.చందన విశేష ప్రతిభ కనబరిచి మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల పిఈటి మక్కెన వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత మాట్లాడుతూ నియోజకవర్గస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని విద్యార్థినులకు స్ఫూర్తి నిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ అభినందించారు.

టెన్నికాయిట్ ఆటలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందిస్తున్న క్రోసూరు సెయింట్ ఆన్స్ ఉపాధ్యాయ బృందం

ఫారడే జయంతి

ప్రజాశక్తి-పెదకూరపాడు

విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ద్వారా ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో మైకేల్ ఫారడే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివ రావు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరుకి చెందిన వైసిపి నాయకుడు తెల్లమేకల సూరయ్య యాదవ్ (72) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. సూరయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూరయ్య కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో డాక్టర్ షరీఫ్, వైసిపి నాయ కులు ఎ.కోటిరెడ్డి, టి.అప్పిరెడ్డి, జడ్పీటీసీ జమీలా గఫూర్ ఉన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు

పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరాన్ని క్లీన్ గుంటూరుగా మార్చుకోవడంలో పారిశుధ్య మెరుగుకు ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం కమిషనర్ నవభారత్ నగర్, విద్యా నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసి, సదరు ప్రాంతాల్లో డంపింగ్ పాయింట్స్‌లో వ్యర్థాలు చెల్లాచెదురుగా ఉండటం, ఉదయం 11 గంటలకు కూడా డంపర్ బిన్ వద్ద వ్యర్థాలు తొలగించక పోవడం పై పారిశుధ్య పర్యవేక్షణ కార్యదర్శులు, ఇనస్పెక్టర్‌లు, సూపర్వైజర్, ఎంహెచ్‌ఒల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులు పిన్ పాయింట్ మేరకు జరగక పోవడం పై శనివారం నాటికీ నివేదిక ఇవ్వాలని ఎంహెచ్‌ఒని ఆదేశించారు. నివేదిక మేరకు భాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చాంబర్ లో తూర్పు నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజా సంఘాల ప్రతినిధులు నూరి ఫాతిమా పారిశుధ్య సమస్యల పై కమిషనర్ దష్టికి తీసుకురాగా స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ నుండి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటామని, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కూడా మెరుగైన పారిశుధ్యం కోసం తగిన సహకారం, సలహాలు అందిచాలని కోరారు. క్లీన్ గుంటూరు అంటే నగర ప్రజలకు ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన పరిసరాలను అందించడమేనని, అందులో నిర్లక్ష్యంగా ఉండే కార్మికులు, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు. డివిజన్ల వారిగా పారిశుధ్య కార్మికులను రేషనలైజేషన్ చేసి ఈ-ఆటోలు ఉన్న డివిజన్లలో ఉదయం 6 గంటల నుండే ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, సెక్రెటరీలు ఉన్న డివిజన్లలోని సూపర్వైజర్లను పారిశుధ్య పనులకు కేటాయించాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. కార్మికులు అవసరమైన డివిజన్లకు ఇతర డివిజన్లలో ఉన్న బదిలీ కార్మికులను కేటాయించాలని, ఈ-ఆటోలకు, మెయిన్ రోడ్ల శుభ్రానికి ప్రత్యేకంగా కార్మికులను కేటాయించాలని ఎస్.ఎస్.లను ఆదేశించారు. సిల్ట్ వర్క్ చేయడానికి అవసరమైన కార్మికులను టెండర్ ద్వారా పిలవాలని ఈ.ఈ.ని ఆదేశించారు. ఇక నుండి పారిశుధ్య పనులను ఉదయం, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ లను ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులువస్తున్నాయని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. కోటేశ్వరరావు, ఎస్.ఎస్.లు రాంబాబు, ఆనందకుమార్, ఆయూబ్ ఖాన్, సోమ శేఖర్, తూర్పు నియోజకవర్గం నాయకులు నూరిఫాతిమా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కూలిపోయిన మురుగు కాల్వ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గుంటూరు విజిలెన్స్ డిఇ శివకుమార్

నాణ్యతా ప్రమాణాలకు లోబడి పనిచేయాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నాలుగు నెలల క్రితం స్థానిక 24వ వార్డులో కొంత మేరకు నిర్మించి ఆగిపోయిన సిమెంట్ మురుగు కాల్వ భారీ వర్షానికి కూలిపోయింది. రూ.11 లక్షలతో నిర్మిస్తున్న ఈ కాల్వ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపించిన కారణంగా కూలిపోయిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించడమే కాకుండా తక్షణమే దీని నిర్మాణపు పనులు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కూలిపోయిన మురుగు కాల్వ పనులను గుంటూరు విజిలెన్స్ డిఇ శివ కుమార్ తమ సిబ్బందితో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మురుగు కాలువ నిర్మాణం ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని, నాణ్యత ప్రమాణాలు లోపించకుండా పనులు చేపట్టాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిష నర్ నయీమ్ అహ్మద్, మున్సిపల్ డిఇయు. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజర్ మధుసూదన్ రావు, లాంప్ డైరెక్టర్ సాల్మన్ పాల్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి- మేడికొండూరు

ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ల్యాంప్ సంస్థ డైరె క్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో మండలంలోని సిరిపురంలో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వ హిం చారు. ముఖ్యఅతిథి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిరిపురం శాఖ మేనేజర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లను ఎలా వినియోగించుకోవాలో, పొదుపు యొక్క ఆవశ్యకతను క్షుణ్ణంగా వివరించారు .డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయితే ఆర్థిక క్రమశిక్షణతో ఉంటారో ఆ కుటుంబాలు అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తాయని సూచించారు. బ్యాంకు ద్వారా రుణాలు ఏ విధంగా పొందవచ్చు,సైబర్ నేరాలు జరగకుండా బ్యాం కు ఖాతాల విషయంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో తెలియజేశారు. కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ కోఆరి్డనేటర్ కె.వెంకటేశ్వరరావు,షేక్ బాజీ, మంగయ్య,విప్పర్ల భాస్కర్,పిల్లి రాజు, పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో పిచ్చిచెట్లను ఎప్పటికప్పుడు తొలిగించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చిచెట్లను ఎప్పటికప్పుడు తొలిగించాలని మున్సిపల్ కమిషనర్ ఎం. జశ్వంతరావు సూచించారు. పిచ్చి మొక్కలను తొలిగించినచోట, మెరకలు తోలించి నీటి నిల్వ లేకుండా చూడాలని ఖాళీ స్థల యజమానులకు శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. తెనాలి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 14వ వార్డు శ్మశానం రోడ్డులోని ఖాళీ స్థలాల్లో దోమల నివారణకు ప్రకటన బోర్డులు ఏర్పాటు చేశారు. నివారణ చర్యల్లో భాగంగా దోమలు చేరకుండా నీటి నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేసి యాంటీ లార్వల్ ఆయిల్స్ పిచికారీ జరిపించినట్లు మున్సిపల్ వైద్యాధికారిణి కెహెచ్ నిర్మల తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో దోమలు అభివృద్ధి చెందే కాలమైనందున ప్రజలు తమ పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో పారిశుధ్య అధికారి ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, వై.అనుపమ, ఎంపిహెచ్ఇఒ ఎ.చంద్ర మౌళి, శానిటేషన్ సెక్రటరీలు ఎన్. ప్రవీణ్ కుమార్, ఎం.శాంతి ప్రియదర్శిని, కె.సంధ్య, జి.చంద్ర శేఖర్, నగర దీపికలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

'చంద్రబాబు చేసిన తప్పుల వల్లే ఈ గతి పట్టింది'

ప్రజాశక్తి-తాడికొండ

చంద్రబాబు అరెస్టుపై చర్చకు రమ్మంటే సభ నుండి టిడిపి ఎమ్మెల్యేలు పారిపోయారని తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ విమర్శించారు శుక్రవారం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. చంద్రబాబు చేసిన తప్పుల వల్లే ఆయనకు ఈ గతి పట్టిందని విమర్శించారు అసెంబ్లీలో చర్చకు సిద్ధమని ప్రభుత్వం ప్రకటిస్తే చర్చకు రాకుండా కాలయాపన చేస్తూ ఇష్టం వచ్చినట్లు ఎమ్మెల్యేలు ప్రదర్శించారని ఎద్దేవ చేశారు. కొద్దిరోజుల్లో చంద్రబాబు చేసిన అవినీతి బాగోతం అంతా బట్టబయలు కానుందని అన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు కుంభకోణాలు బయటకు వస్తాయని, సభ నిబంధనలకు విరుద్ధంగా హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ తన స్థాయిని మరచి విజిల్స్ వేయడం తగదని విమర్శించారు.

కొనసాగుతున్న ఎస్.ఐ దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు సిటి

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా గుంటూరు రేంజ్ పరిధికి సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఈ దేహదారుఢ్యా పరీక్షల ను గుంటూరు రేంజ్ ఐ.జి పాల్ రాజు,తో పాటు ఒంగోలు పిటిసి ప్రిన్సిపాల్ దామోదర్ అడిషనల్ ఎస్పీ సుప్రజా పర్యవేక్షించారు. 902 మంది అభ్యర్థులు హాజరవ్వగా 517 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు ఐ.జి తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టుల అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లతో పాటు 1600,100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రావు , ఆర్ఐలు రాజారావు, రమేష్ కష్ణన్, థామస్ రెడ్డి, రాఘవయ్య, సి.ఐ లు, ఎస్సైలు, ఐజి కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-దుగ్గిరాల

జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా స్థానిక గణేష్ పురంలో శుక్రవారం ఇంటింటికి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఒ ఎ.శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను సర్వే చేస్తున్న సిబ్బందికి తెలియజేయాల్సిందిగా కోరారు. ఇళ్ల వద్ద జరుగుతున్న సర్వేలో ఏడు రకాల రక్త పరీక్షలు చేసి సమస్యలు ఉన్న వారికి ఈ నెల 30 నుండి నవంబర్ 6 వరకు జరిగే హెల్త్ క్యాంపులో డాక్టర్లతో పరీక్షలు జరిపిస్తామని చెప్పారు. హెల్త్ క్యాంపులో 14 రకాల రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అబ్దుల్ రెహమాన్, డాక్టర్ ఇందిర పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న డిఎం అండ్ హెచ్‌ఒ శ్రవణ్‌కుమార్

పంచాయతి కార్యదర్శులకు క్యూఆర్ కోడ్ మిషన్ లను పంపిణీ చేస్తున్న జడ్పీటిసి కందుల సిద్దయ్య

క్యూఆర్ కోడ్ మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- మేడికొండూరు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాల క్యూఆర్ కోడ్ మిషన్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్ మాట్లాడుతూ పంచాయితిలకు చెల్లించాల్సిన వివిధ రకాల పన్నులను నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులు విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. మరో ముఖ్య అతిధి జడ్పీటిసి సభ్యులు కందుల సిద్దయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఆన్‌లైన్ పంచాయతి చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్‌రెడ్డి, మేడికొండూరు-2 ఎంపీటీసీ కొలకలూరి సామ్రాజ్యం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ప్రభాకరరావు , విస్తరణ అధికారి పి. రవికుమార్, పలు గ్రామాల పంచాయతి కార్యదర్శులు ఎండిఎ రెహమాన్, వంశీకృష్ణ, సులేమాన్ బాషా, శివరావు, రసూల్, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

మృతుల కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణం లోని ఏడవ వార్డు డివిసి కాలనీలో నివసిస్తున్న రెండు కుటుంబాలు మద్దెల మహేంద్ర, ప్రేమ్‌చంద్, ఆయా కుటుంబాలకు చెందిన చిన్న పిల్లలు ఆట లాడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెం దారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశ య్య ఆదేశాల మేరకు ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపా యల చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబ సభ్యులను పొన్నూరు వైసిపి నాయ కులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంక టేశ్వరావు, పట్టణ జే సి ఎస్ కన్వీనర్ అమెరినేని సాంబశివ రావు, ఎస్సీ నాయకులు గేరా సంజీవ్, యాడ్లూరి మస్తాన్ రావు డివిసి కాలనీ ఇంచార్జ్ అరేటి మధుసూదన్ రావు,కన్వీనర్లు కాగిత సురేష్, వైసిపి నాయ కులు ముద్ర బోయిన బాబు, గిరిజన నాయకులు ఎద్దేటి. వెంకట సుబయ్య, అంబటి వెంకటేశ్వర రావు, జమాల్ పఠాన్‌లు పరామర్శించారు.

పంట పొలాల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

వ్యవసాయ పంటలకు ఇచ్చే విద్యుత్తు లైన్లు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది. ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యు రోడ్డు, ఇప్పటం, మెల్లంపూడి గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మంగళగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గ్రామాల రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

పరిసరాలు పచ్చదనంగా ఉండాలి

గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంక్‌లను తనిఖీ చేసిన జెసి

ప్రజాశక్తి - గుంటూరు

వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందజేసేలా చూడాలని జెసి రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఎల్‌పిజి గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంక్‌లను తనిఖీ చేశారు. గ్యాస్ గోడౌన్‌లో ఉండాల్సిన సిలిండర్లు, పెట్రోల్ బంక్‌లో కొలతలను పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతు వినియోగదారులకు సకాలంలో అన్ని అవసరాలు అందే విధంగా చూడాలని గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంక్ ఇన్‌ఛార్జిని ఆదేశించారు. గోడౌన్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు పచ్చదనంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. శుభ్రమైన వాతావరణంలో పని చేసుకోవటానికి తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

రికార్డులు పరిశీలిస్తున్న జెసి రాజకుమారి

నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు ర్యాంప్‌లు రోడ్డు మీదకు రాకుండా, సెట్ బ్యాక్‌లో నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేయాలని, నిబంధనలు పాటించని వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఎస్.వి.ఎన్.కాలని, వికాస్ నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి తదుపరి అనుమతులపై పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవన నిర్మాణాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఎల్‌టిపిలు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్ లైన్ ద్వారా డి.పి.ఎం.ఎస్.లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేయాలని, లేకుంటే తదుపరి అనుమతుల జారీ నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ కాని, లేదా మాస్టర్ ప్లాన్‌లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. సెట్ బ్యాక్ పోర్షన్ లో, రోడ్ వైడెనింగ్ పోర్షన్‌లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్దేశిత ఎత్తు మించినా కూడా ఆక్యుపెన్సీ ఇవ్వడం జరగదన్నారు. ర్యాంప్‌లు రోడ్ మీదకు రాకుండా చూడాలని, అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం గ్రీనరికి కేటాయింపు ఉండాలన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్ట్ పిట్‌లు నామమాత్రం కాకుండా పక్కాగా పని చేసేలా కనెక్ట్ చేయాలన్నారు. నిర్మాణాలు జరిగే సమయంలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిర్దేశిత అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం నిర్మాణం జరుగుతున్నదీ లేనిదీ పరిశీలించాలని ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అజయ్ కుమార్, టిపిఎస్ హృదయరాజు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

భవనాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్ కీర్తి చేకూరి

పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలి

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుంటూరు

పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానిక తాలూకాలోని పెన్షనర్ హోంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 2018 నుండి పెండింగ్‌లో ఉన్న డిఆర్ అరియర్లు చెల్లించాలని, పిఆర్‌సి బకాయిలు పెన్షనర్లకు 4 సంవత్సరాలలో 16 వాయిదాలలో చెల్లించాలనే ఆలోచన సరికాదన్నారు. పెన్షనర్లకు అరియర్లు ఏకమొత్తంలో చెల్లించాలని 2022 పిఆర్‌సి అనామలీస్ సరిచేయాలని, అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 2015 పిఆర్‌సిలో ఇచ్చిన విధంగా సవరణ చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు పెన్షనర్ కన్నా ముందు వారి స్పౌస్ మరణిస్తే వారికి ఫ్యునరల్ ఛార్జీల చెల్లింపునకు సవరణ ఉత్తర్వులు జారీకి చీఫ్ సెక్రెటరీ హామీ ఇవ్వటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ అడ్వైజర్ దాలినాయుడు మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్‌లో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గత నెల చాలా మంది సీనియర్లకు అడిషనల్ క్వాంటం 5శాతం తగ్గించటం ఈకోవలోనిదేనని అన్నారు. సెక్రెటరీ జనరల్ జి.ప్రభుదాసు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ హెచ్‌సిటిలో అసోసియేషన్‌ను సభ్యసంఘంగా రిజిస్టర్ చేయటానికి ప్రభుత్వం అంగీకరించిందని, త్వరలోనే ఉత్తర్వులు వస్తాయన్నారు. సమావేశంలో ట్రెజరర్ టివిఎస్-ఎస్ఆర్ఎ శర్మ, 21 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఐఎఎస్ కోర్సు కోచింగ్ ప్రారంభం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీతో విజయవాడ తక్షశిల ఐఎఎస్ అకాడమి ఎంఒయు

మాట్లాడుతున్న విసి రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో ఒక రంగంలో నైపుణ్యత ఉంటుందని, దానిని ఎంపిక చేసుకునే విధానం సరిగా ఉంటే వారి లక్ష్యాల సాధన సులువు అవుతుందని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విసి పట్టేటి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం వర్సిటీలో తక్షశిల ఐఎఎస్ అకాడమి, వర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఐఎఎస్ కోచింగ్ కోర్సును విసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సివిల్ సర్వీసెస్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సివిల్ సర్వీసెస్ హోదాలో సమాజంలో ఉన్న ప్రతి ఒక్క సెక్షన్‌కి ప్రతినిధిగా ఉంటారన్నారు. సివిల్ సర్వీసెస్ ఆలోచనా ఉన్న వారందరూ దానిని సాధించే క్రమంలో ఏకాగ్రత, కృషి, పట్టుదల, అంకితభావం, మానసిక ప్రశాంతతను అవగతం చేసుకున్న పుడే సాధ్యమవుతుందని సూచించారు. ఏ రంగంలో వారైనా ఆయా రంగాల్లో రాణిస్తే సంతృప్తి ఉంటుందనే భావన నేడు సమాజంలో నెలకొందని సివిల్ సర్వీసెస్ సాధిస్తే విజయవంతమైన జీవితం అనే అపోహలు ఉండకూడదన్నారు. ఏదైనా ఒక లక్ష్యం వైపు వెళ్లాలనుకుంటే అందులో సానుకూల దృక్పథం ముఖ్యమన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్ ప్రారంభించడం గొప్పవిషయంగా భావిస్తున్నామని తెలిపారు. డిగ్రీ, పీజీ, ఐఎఎస్ కోచింగ్‌కు సంబంధించి ఎం ఏ పబ్లిక్ పాలసీ కోర్సు ఎంతో మందికి ఉపయోగ పడుతుంది అన్నారు. తక్షశిల ఐఎఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ బి. ఎస్.ఎన్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయంతో ఎంఒయు కుదుర్చుకొని ఐఎఎస్ వంటి శిక్షణ కోర్సును అందించటం గొప్పవిషయంగా భావిస్తున్నామన్నారు. 8 ఏళ్ల క్రితం ప్రారంభించిన తమ సంస్థ ఎనిమిది మంది విద్యార్థుల నుంచి 600 మంది విద్యార్థుల వరకు చేరుకున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్‌కు డిగ్రీని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ను కంబైన్డ్ చేస్తూ ఇంటిగ్రేటెడ్ సివిల్స్ కోచింగ్ ప్రారంభించటం గొప్ప విషయం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్హత పూర్తయిన వారు నేరుగా డిగ్రీతో ఐఎఎస్ కోచింగ్‌కు రావచ్చు అన్నారు. ప్రస్తుతం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో చేసుకున్న ఎంఒయు లో భాగంగా భవిష్యత్తులో సౌత్ ఇండియా, నార్త్ ఇండియా నుంచి కూడా అభ్యర్థులు ఇక్కడ ఇంటిగ్రేటెడ్ ఐఎఎస్ కోచింగ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరణ మాట్లాడుతూ వర్సిటీలో నడుస్తున్న ఐఎఎస్ ఇంటిగ్రేటెడ్ కోర్సు సిలబస్ రూపకల్పన, ఎగ్జామ్ నిర్వహణ వంటివి సివిల్ సర్వీసెస్‌కు అనుసంధానమయ్యేలా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో హెచ్ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ నాగరాజు , వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ స్వరూప రాణి, ప్రొఫెసర్ సిద్ధయ్య, ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి, ప్రొఫెసర్ ప్రమీల రాణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన వర్సిటీ ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు

పాల్ ల్యాబ్స్‌పై ముగిసిన రాష్ట్ర స్థాయి శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పర్సనల్ అడాప్టివ్ లెర్నింగ్ (పిఎఎల్) కార్యక్రమంపై రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు రెండ్రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది.స్థానిక ఏసీ కాలేజీ, జెడి శీలంహాల్లో నిర్వహించిన ఈ శిక్షణలో కాన్జీనియస్ సంస్థ తరపున రష్మీ, ఉజ్వల్ శ్రీహర్ష పాల్‌ల్యాబ్ నిర్వహణ, ట్యాబ్ ఉపయోగించే విధానంపైట్రైనింగ్ ఇచ్చారు. ఇందులో 60 మంది ప్రధానోపాధ్యాయు లతోపాటు, 120 మంది ఉపాధ్యాయులు శిక్షణపొందారు. పాల్ ల్యాబ్స్ రాష్ట్ర నోడల్ అధికారి విజయభాస్కర్ మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు. స్టేట్ కోఆర్డినేటర్ కె.వి.సత్య నారాయణ పాల్ ప్రోగ్రాం ప్రాధాన్యతను వివరించారు.రాష్ట్ర ఐటీ సెల్ సూపరింటెండెంట్ సుధాకర్ పాల్‌ల్యాబ్ నిర్వహణ, ప్రాధాన్యత గురించి వివరించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ చాలా ఎఫెక్టివ్‌గా జరిగిందని స్వేర్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ అనిరుధ్, ప్రోగ్రామ్ మేనేజర్ రూపేష్ అన్నారు. రాష్ట్ర బైజూస్ మానిటరింగ్ అధికారి సిహెచ్‌విఎస్ రమేష్, విద్యా సమీక్ష కేంద్ర అధికారి వెంకట్రావు శిక్షణను పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న విజయ్‌భాస్కర్

కళ్ళం కళాశాలలో ఘనంగా సంకల్ప్-2023 వేడుకలు

విద్యార్థులు సాంకేతికత అందిపుచ్చుకోవాలి : ప్రొఫెసర్ డివి రామకోటిరెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు సిటి

ఐటి రంగంలోనే కాకుండా ఐటి ఆధారిత రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చు కోవ డానికి విద్యార్థులు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొంది ంచుకోవాలని ప్రొఫెసర్ డివి రామకోటిరెడ్డి తెలిపారు. శు క్రవారం కళ్లం హరినాధరెడ్డి ఇన్‌స్టి ట్యూట్ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో జాతీయ స్థాయిలో టెక్నికల్ మరియు మేనేజ్మెంట్ (సంకల్ప్ -2023) వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని డైరెక్టర్ డాక్టర్ ఎం ఉమా శంకరరెడ్డి తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న రామకోటిరెడ్డి ప్రసంగిస్తూ ప్రాథ్రామిక వస్తు ఉత్పత్తి, గిడ్డంగి, ఫుడ్ ప్రొసెసింగ్ మొదలైన విభాగాలను గురించి కూడా విద్యార్థులు అధ్యయనం చేయా లన్నారు. సంకల్ప్ -2023 కన్వీనర్ డాక్టర్ జెవికె రత్నం మాట్లాడుతు వేడుకల్లో జాతీయ, ఇంజినీరింగ్, మేనేజ్మెంట్ విద్యార్థులు 2500 మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు. వివిధ విభాగాల్లో పేపర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ ట్రెజరర్ హంట్, మార్కెట్ మేకర్స్,బిజినెస్ క్విజ్ మొదలైన పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా విభాగంలో చదరంగం, క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, త్రోబాల్ తదితర ఆటలు రెండు రోజులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రెసిడెంట్ పి వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బిఎస్ బి రెడ్డి, డీన్ డాక్టర్ పిఎల్ మాధవరావు, ఎఐ కళ్లం నవ్య,50 కళాశాలల ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులు

ప్రొఫెసర్ రామ కోటిరెడ్డిని సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం